RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 16 శనివారం సంపుటి : 29 సంచిక : 188



2 లో

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల

# ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలం మన స్వాతంత్ర్యం

– ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్ట్ 15): మార్కాపురం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ కార్యాలయం, మార్కాపురం మండలం లోని రాయవరం గురుకుల పాఠశాలలో నిర్వహించిన 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిపాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశం కోసం ఎందరో స్వాతంత్ర సమరయోధులు ఎన్నో త్యాగాలు చేశారని దాని ఫలితమే ఇప్పటి మన స్వాతంత్రం అని అన్నారు. రాయవరం గురుకుల పాఠశాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి దేశానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు లు విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని మునుపెన్నడు లేని విధంగా తల్లి కి వందనం పేరుతో ఎంతమంది విద్యార్థులున్నా అందరికీ సంవత్సరానికి 13000 చొప్పున ఇస్తున్నారని , నాణ్యమైన బియ్యంతో విద్యార్థులకు 2 లో

# త్యాగధనుల త్యాగాన్ని మరువరాదు



– మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్ట్ 15): పట్టణంలోని స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయం నందు మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబు ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మువ్వన్నెల జండా ను ఎగరేసి అనంతరం బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్నా మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన కోసం స్వాతంత్ర్య సమర యోధులు చేసిన త్యాగాలను మరువరాదని అన్నారు. స్వాతంత్ర్య ఫలాలను అందరికీ పంచకుండా ఇప్పటి పాలకులు పాక్షిక వైఖరిని అవలంభించడం సరికాదన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు బట్టగిరి తిరుపతిరెడ్డి, డాక్టర్ కనకదుర్గ, మాజీ ఎంపీపీ అరుణా చెంచిరెడ్డి, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బాల మురళి కృష్ణ , చాతరాజు పల్లి అంజమ్మ శ్రీనివాస్, గుంటక వనజాక్షి చెన్నారెడ్డి,ముత్తారెడ్డి వెంకటరెడ్డి, నల్లబోతుల కొండయ్య లు పాల్గొన్నారు.

# జనసేన కార్యాలయంలో

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 15): పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ 2 లో

# దేశం కోసం ప్రాణాలర్పించిన యోధులను స్మరించుకుందాం



– ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

అగ్ని న్యూస్,త్రిపురాంతకం (ఆగష్టు 15): దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన యోధులను స్మరించుకుందాం అని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను గుర్తు చేసుకుని,వారిని స్మరించుకుంటూ రెండు నిముషాలు మౌనం పాటించారు.అనంతరం జండా ఎగరవేశారు. మండల రెవెన్యూ కార్యాలయము నందు తహసిల్దారు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో,పోలీస్ స్టేషన్ లో సీఐ అస్సాన్,ఎస్ఐ శివ బసవరాజు ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జండా ఎగర వేశారు. అదేవిధంగా మండలం లోని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

## స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల

మొదటి పేజీ తరువాయి ...

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్ట్15): 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని,జాతీయ జండా ను ఆవిష్కరించారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మునిసిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ బాల ఈశ్వరయ్య, కౌన్సిలర్లు, మునిసిపల్ కమీషనర్ ఇ.వి. రమణబాబు, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలం మన స్వాతంత్ర్యం

మొదటి పేజీ తరువాయి ...

హాస్టల్లో భోజనం అందిస్తున్నారని, ప్రతి విద్యార్థికి యూనిఫామ్, పుస్తకాలు ఉచితంగా అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాలలో నీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా త్వరలోనే ఈ సమస్య పరిష్కరిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున,సొసైటీ చైర్మన్ జవ్వాజి రామానుజుల రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి,టిడిపిమండల పార్టీ అధ్యక్షులు కాకర్ల శ్రీనివాస్ యాదవ్, 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ , కౌన్సిలర్ చిన్న శేక్షావలి , డాక్టర్ మౌలాలి, దూదేకుల మస్తానయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ రమణ లు పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

మొదటి పేజీ తరువాయి ...

వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలొడ్డి అమరులైన వీరుల త్యాగాలను గుర్తుంచు కోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాస్ , నరసింహ, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.




## స్వాతంత్ర దినోత్సవం వేల రెప రెప లాడిన మువ్వన్నెల జెండా



జిల్లాపరిషత్ పాఠశాల కు 300 మీటర్ల జాతీయ జెండా ను బహుకరించిన కాళంగి పెద్ద శ్రీనివాసులు

అగ్నిన్యూస్,తర్లుపాడు(ఆగస్ట్15): మండలం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనముగా నిర్వహించారు. తర్లుపాడు తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ కెకె కిషోర్ కుమార్ జాతీయ జెండా ను ఎగరవేశారు. తర్లుపాడు రక్షక భట కార్యాలయం లో ఎస్ ఐ బ్రాహ్మనాయుడు జెండా ను ఎగరవేశారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి జెండా ను ఎగరవేశారు.విద్యాశాఖ కార్యాలయం లో యంఈఓ అచ్యుత సుబ్బారావు జెండాను ఎగరవేశారు. పశువైద్యశాఖాధికారి కార్యాలయం లో డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి జెండాను ఎగరవేశారు. అనంతరం తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు భారీ జాతీయ జెండా తో గ్రామం లో భారత్ మాతాకీ జై అంటూ స్వాతంత్ర సమరయోధుల నినాదం తో జాతీయ పతాక ర్యాలీ నిర్వహించారు. పాఠశాలకు భారీ జాతీయ జెండాను కాళంగి శ్రీనివాసులు పాఠశాలకు బహుకరణ గా ప్రధానోపాధ్యాయులు యం సుధాకర్ బాబు, పాఠశాల చైర్మన్ వెన్నా రాజా రామ్ రెడ్డి కి అందజేశారు.అనంతరం కాలంగి శ్రీనివాసులు మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ఆగస్టు 15,1947లో మనం భారతదేశం బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. ఈ సందర్భంగా భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగురవేసి, స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు నివాళులు అర్పిస్తు స్మరించటం భారత స్వాతంత్ర పోరాటం ఒక అలుపెరగని పోరాటం, ఎందరో త్యాగాలకు ప్రతీక. అహింస సిద్ధాంతాన్ని ఏకతాటిపై నడిపించిన గాంధీ, కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపారు. సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్ గురు వంటి ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలి. దేశ పురోగతికి దోహదపడే సామర్థ్యం, పర్యావరణ పరిరక్షణ, చట్టాన్ని గౌరవించడం, తోటి వారికి సహాయపడటం, దేశ ప్రజల కోసం మంచి పనులు చేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం! మన దేశం మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతమైన పౌరులుగా ఉంటూ భారతదేశ అభివృద్ధికి కృషి చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ బుర్రి చంద్ర శేఖర్,కోప్షన్ అక్బర్ వలి, గ్రామ పెద్దలు ఈర్ల వెంకటయ్య, గౌతుకట్ల సుబ్బయ్య, గోను వెంకటేశ్వర్లు, షేక్ ఖాసీం వలి, గాయం లక్ష్మి రెడ్డి, అన్ని కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్ బి ఐ జూనియర్ అసోసియేట్ ఉద్యోగానికి ఎంపికైన నేతాజీ విద్యార్థి

అగ్నిన్యూస్,మార్కాపురం (ఆగస్ట్15):భారతీయ స్టేట్ బ్యాంక్ వారు గురువారం విడుదల చేసిన జూనియర్ అసోసియేట్ ( వెయిటింగ్ లిస్ట్ – 1) ఉద్యోగాల తుది ఫలితాలలో మార్కాపురం పట్టణం లోని నేతాజీ ఇన్స్టిట్యూట్ అఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ నందు శిక్షణ పొందిన మేడిగ గణేష్ కుమార్ ( రోల్ నంబర్ :3321017979) ఎస్ బి ఐ బ్యాంక్ జూనియర్ అసోసియేట్ ఉద్యోగానికి ఎంపికైనట్లు సంస్థ గౌరవ సలహా దారులు కొత్తెర్వ కాశిరెడ్డి తెలిపారు. ఉద్యోగం సాధించిన అభ్యర్థి గణేష్ కుమార్ మాట్లాడుతూ నాన్ మ్యాథ్స్ విద్యార్థి అయినా తనకు మన దేశం లో అతి పెద్ద బ్యాంక్ లో ఉద్యోగం సాధించదానికి కారణం కేవలం నేతాజీ ఇన్స్టిట్యూట్ అధ్యాపకుల బోధన మెలుకువలు, అర్థమెటిక్ రీజనింగ్ లో తారక్, కాశిరెడ్డి సర్ అందించిన షార్ట్ కట్ మెథడ్స్ , స్పీడ్ మ్యాథ్స్ ట్రిక్స్ చాలా దోహదపడ్డాయని తెలిపారు.కాగా ఇటీవల గణేష్ కుమార్ యూనియన్ బ్యాంక్ నందు లోకల్ బ్యాంక్ ఆఫీసర్ గా ఎంపికయ్యారు.ఈ సంవత్సరం లో గణేష్ కుమార్ కి ఇది రెండవ బ్యాంక్ ఉద్యోగం కావడం గమనార్హం.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగం సాధించిన గణేష్ ను ఇన్స్టిట్యూట్ అధ్యాపక బృందం తారకబ్రహ్మం, శేషు, గౌతమ్, ఫణి కుమార్, ఫణింద్ర రెడ్డి, వీరభద్రారెడ్డి, రమణారెడ్డి, రాజశేఖర్ అభినందనలు తెలిపారు.

## చెన్నకేశవ స్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్15): శ్రావణమాసం సందర్భంగా నాలుగో శుక్రవారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు సామూహిక వరలక్ష్మి వ్రత మహెూత్సవ కార్యక్రమం  జరిగినది. ఈ ఓ గోలమరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వ్రతాల కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు, ఇతర అర్చకులు మహిళా భక్తులచే సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహించేశారు.

## గాంధీ కలుగన్న గ్రామ స్వరాజ్యం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం




### - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా

అగ్ని న్యూస్,ఒంగోలు (ఆగస్టు 15): జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా  జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం ఎంతోమంది త్యాగధనులు ప్రాణాలు  ఫణంగా పెట్టారని తెలిపారు. గాంధీ కలలు కన్న స్వరాజ్యం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్ రెడ్డి, కేకేసీ చైర్మన్ దర్శి నియోజకవర్గ కోఆర్డినేటర్ కైపు వెంకట కృష్ణ రెడ్డి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శి రవి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, తాత శ్రీనివాస్ రావు, కాకర్లపూడి వేణు, గోరంట్ల కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇరిగినేని నరసయ్య , షేక్ రవూఫ్ ,పైనం మధు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



అగ్నిన్యూస్,శ్రీశైలం(ఆగస్టు15): శ్రీశైల దేవస్థానంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన పరిపాలన కార్యాలయ భవన ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మహాగణపతి పూజ జరిపించిన అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పమాలను అర్పించారు.అనంతరం ప్రత్యేక ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, హెూంగార్డ్ సిబ్బంది పతాక వందనం చేశారు. కార్యనిర్వహణాధికారి జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం జాతీయగీతం ఆలకించబడింది. ఈ సందర్భంగా కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎందరోదేశభక్తుల స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా లభించిన స్వేచ్ఛ స్వాతంత్ర్యలను మనం అనుభవిస్తున్నామని ఈ సందర్భంగా స్వాతంత్ర ఉద్యమ ఘట్టాలను వివరించారు. సంవత్సర కాలంలో దేవస్థానం సాధించిన ప్రగతిని తెలియజేశారు.క్షేత్రాన్ని దర్శించే భక్తుల సంఖ్య రోజుకు అధికమవుతుందని భక్తుల రద్దీకి అనుగుణంగా ఆయా సౌకర్యాలుకల్పించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తుల రద్దీ కనుగుణంగా ఆయా సౌకర్యాల కల్పనకు దేవస్థానం తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. క్షేత్రాభివృద్ధి అనేది నిరంతరం జరిగే ప్రక్రియ అని సిబ్బంది అందరూ కూడా క్షేత్రాభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. దేవస్థానంలో ఆయా విభాగాలలో గత సంవత్సర కాలంగా సాధించిన ప్రగతిని వివరించారు.అనంతరం శ్రీ సాయి లిక్షితశ్రీ లిక్షితశ్రీ నృత్య కళాశాల నందికొట్కూరు వారు  దేశభక్తి గేయాలకు అనుగుణంగా ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యం అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు, పలువురు శాఖాధిపతులు, విభాగాధిపతులు, సిబ్బంది, శివసేవకులు, ఎస్పీఎఫ్ సిబ్బంది, హెూంగార్డు సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

### న్యాయమూర్తి భరత్ చంద్ర

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్ట్15):గిద్దలూరు లో సెప్టెంబర్ 13వ తేదీన జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని గిద్దలూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ భరత్ చంద్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు పరిష్కరించుకునేందుకు ఇదే సరైన వేదిక మార్గమని అన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కరించబడ్డ కేసులకు ఎటువంటి అప్పీల్ ఉండదని ఇదే అంతిమ తీర్పు అని న్యాయమూర్తి భరత్ చంద్ర  అన్నారు.కక్షిదారులు కట్టిన రుసుము కూడా వెనక్కి ఇప్పించబడునని న్యాయమూర్తి తెలిపారు. సెప్టెంబర్ 13వ తేదీన జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని భరత్ చంద్ర విజ్ఞప్తి చేశారు.







## శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో

# ఎమ్మెల్యే కందుల ప్రత్యేక పూజలు



అగ్నిన్యూస్,త్రిపురాంతకం(ఆగస్ట్15): మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి  ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన త్రిపురాంతకములోని శ్రీ బాల త్రిపుర సుందరి దేవిఅమ్మవారి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున, ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకట రెడ్డి, వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు, మార్కాపురం సొసైటీ చైర్మన్ జవ్వాజి రామానుజుల రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల శ్రీనివాస్ యాదవ్, 33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, పిన్నిక మల్లికార్జున, చిట్యాల శేఖర్ రెడ్డి, కందుల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుత రోజుల్లో చట్టాలపై అవగాహన అవసరం




6వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం. శుభవాణి

అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్15): ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్క పౌరుడు భారత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మార్కాపురం ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.శుభవాణి  పేర్కొన్నారు.ఈ మేరకు శుక్రవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో విశ్రాంత ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు న్యాయవాది షేక్. మీరావలి రచించిన చట్టం - కిరణం అనే పుస్తకాన్ని ఆమె ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా రచయిత  మీరావలి  మాట్లాడుతూ చట్టాల పట్ల కనీస అవగాహనే లక్ష్యంగా అందరికి సులభంగా అర్దమయ్యే విధంగా ఈ పుస్తకాన్ని రచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి. దేవేందర్ రెడ్డి, మార్కాపురం బార్ అధ్యక్షులు సయ్యద్ అలీ జహీర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల అంకురార్పణ



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్ట్15):శ్రీకృష్ణాష్టమి బ్రహ్మోత్సవాల సందర్భంగా వేణుగోపాల స్వామి కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకి అంకురార్పణ స్వచ్ఛనాద ఆరాధన కార్యక్రమాన్ని, గోపూజ పుట్టమన్ను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, యాదవ సోదరులు పాల్గొన్నారు. దేవస్థాన కమిటీ అధ్యక్షులు చల్లా నరసింహులు యాదవ్, దేవస్థానం మాజీ అధ్యక్షులు ఓ వెంకటయ్య యాదవ్, గౌరవ సలహాదారు నంద్యాల శ్రీనివాస్ యాదవ్, సెక్రటరీ  వెంకటేశ్వర్లు యాదవ్, ట్రెజరర్ గురువయ్యు యాదవ్, గంగుల పోలు రాజు,కడదం శ్రీనివాస్ యాదవ్, అంకయ్య యాదవ్, ఉపాధ్యక్షులు జంగాల బాల యాదవ్, యాదవ పెద్దలందరూ పాల్గొని బ్రహ్మోత్సవాలని ప్రారంభం చేశారు.



# దశాబ్ద కాలంగా నిరుపయోగం లో ఉన్న పాఠశాల తరగతి గదిని పున:నిర్మించిన గ్రామ సర్పంచ్ మస్తాన్

అగ్నిన్యూస్,తర్లుపాడు(ఆగస్ట్15):దాదాపు రెండున్నర లక్షల రూపాయల ఖర్చుతో   నిరుపయోగంగా ఉన్నటువంటి పాఠశాల తరగతి గదిని గ్రామస్తులు, తల్లిదండ్రుల కమిటీ సహకారంతో ఉపయోగంలోకి తెచ్చిన గ్రామ సర్పంచ్ మస్తాన్ ను గ్రామస్తులు  పాఠశాల సిబ్బంది అభినందించారు.79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా తర్లుపాడు మండలం కేతగుడిపి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ పాలెం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు దాదాపు దశాబ్ద కాలంగా నిరుపయోగంగా ఉన్నటువంటి పాఠశాల తరగతి గదిని గ్రామ సర్పంచ్ అయినటువంటి డి.పి.మస్తాన్ దాదాపు రెండున్నర లక్షల రూపాయల వ్యయంతో గ్రామస్తులు, తల్లిదండ్రుల కమిటీ సహాయంతో పూర్తి చేయించటం జరిగినది. దీని కొరకు మాజీ ఎస్ఎంసి చైర్మన్ బి విజయ శేఖర్  ప్రస్తుత ఎస్ఎంసి చైర్మన్ పి రమేష్ , మార్కాపురం మున్సిపాలిటీ 18 వ బ్లాక్ కౌన్సిలర్ డి కరిముల్లా, గ్రామ పెద్దలు 6 మంది  సహకరించటం జరిగినది. దీనికిగాను వారందరికీ ప్రత్యేకముగా కృతజ్ఞతలు తెలియచేయటం జరిగినది.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ  సిబ్బంది,ఎస్ఎంసి సభ్యులు, గ్రామస్తులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే   only soft copy

# స్త్రీ శక్తి - ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి




అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్ట్15): గిద్దలూరు పట్టణంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు అమలు చేసిన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహిళలు భారీగా తరలివచ్చారు.ఉచిత బస్సు ప్రారంభోత్సవానికి ముందు సీఎం చంద్రబాబు చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఆగస్టు 15 నుంచి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో మహిళలందరికీ ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించేందుకు ఉచితబస్సు ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అన్నారు. పల్లె వెలుగులు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో రాష్ట్ర వ్యాప్తంగా తిరగవచ్చని నెలకు మహిళలకు 1000 నుంచి 2000 వరకు ఆదా అవుతుందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే మహిళలకు తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలోకి 15000 నగదు జమ చేయడం జరిగిందని దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం తో పాటు ఇపుడు మహిళలకు ఉచితబస్సు ప్రయాణం కూడా ప్రారంభించడం జరిగిందన్నారు.

# మండలం లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఆగష్టు 15): మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు ఉత్సాహంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. బీ చెర్లోపల్లె సచివాలయం లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఆకుమళ్ళ శ్రీనివాసులరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ భాగ్యలక్ష్మి పాల్గొని జాతీయ జండాను ఆవిష్కరించి, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తంగిరాలపల్లి గ్రామ సచివాలయం, తంగిరాలపల్లి హై స్కూల్ తమ్మడపల్లి, ఎస్సీ పాలెం స్కూల్లో  స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఐటీడీపీ నక్కా శ్రీను, జిల్లా బీసీ సెల్ మీడియా కోఆర్డినేటర్ తోకల ఎల్లయ్య హై స్కూల్ హెచ్ యం గాలయ్య, రఘురామిరెడ్డి, తమ్మడపల్లి హెచ్ యం జింక నరసింహరావు, స్కూల్ ఎస్సీ పాలెం హెచ్ యం చెన్నారెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, విద్య కమిటీ చైర్మన్ లింగాల శారమ్మ, వైస్ చైర్మన్ లింగాల సాలమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పెద్దారవీడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో టీడీపీ సీనియర్ నాయకులు గొట్టం రామ నారాయణరెడ్డి,ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనినారు.ఈ సందర్భంగా రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ నేటి ఈ స్వాతంత్ర్య సంబరం ఎందరో వీరుల త్యాగ ఫలితమని, స్వాతంత్ర ఉద్యమములో అలుపెరగని పోరాటంచేసి ప్రణాలర్పించిన వారిని స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని ఆకాంక్షస్తూ అందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే   only soft copy

# ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్15): స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం ఉదయం మార్కాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గౌరవ అధ్యక్షులు బండి లక్ష్మీదేవి చేతుల మీదుగా జెండా వందనం జరిగినది. ఈ కార్యక్రమంలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి  బాలు నాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పిటిసి నారు బాపన్ రెడ్డి, ఎంఈఓ, పిఈటి, విద్యార్థినిలు, కార్యాలయ సిబ్బంది ,ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో,  సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాజరైన ఎంపీపీ, డివిజన్ డెవలప్మెంట్ అధికారి, ఎండిఓ అందరికీ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆనాటి దేశ నాయకులను వారు చేసిన చరిత్ర ఘట్టాలను వివరించారు.

# ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 15): పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వాసవి విద్యా నికేతన్ లో నిర్వహించిన కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ ముఖ్య అతిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రంగయ్య, ఏ ఓ రంజిత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఓం సాయి వికాస్ విద్యా నికేతన్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు ముఖ్య అతిథిగా  పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి శ్రీనివాసు, ప్రిన్సిపాల్ చలమయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యర్రగొండపాలెం మండలం లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (ఆగష్టు 15): మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, పాఠశాలల్లో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్థానిక గాయత్రి పబ్లిక్ స్కూల్ లో చైర్మన్ పి.నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహిచారు.ఈ కార్యక్రమం లో డైరెక్టర్ జి. పున్నారావు, ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు,ఏ.ఓ రామ కృష్ణ రెడ్డి, టీచింగ్ స్టాఫ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.పట్టణం లోని జామియా మసీదు మసీదు ప్రక్కన మదరస - ఎ - మీఫతాహుల్ ఉలూమ్ ప్రిన్సిపల్ షేక్ మౌలానా హిదాయితుల్లా ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మౌలానా హిదాయతుల్లా, మౌలానా మహమ్మద్ హుస్సేన్, మౌలానా జుబేర్, హఫీజ్ మహమ్మద్ ఖాజా, ఉర్దూ టీచర్ గుల్ సేన్ బేగ్ హఫీజ్ అబ్దుల్లా, హఫీజ్ రియాజ్, ముతవల్లీలు ఎం. కరిముల్లా బేగ్, ఎం. ఖాదర్ బేగ్, షేక్ అమీన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎందరో త్యాగమూర్తుల కష్ట ఫలితమే నేటి స్వేచ్ఛ జీవితం

– కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్

అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్15): ఎందరో త్యాగమూర్తుల కష్ట ఫలితమే నేటి స్వేచ్ఛ జీవితం అని కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ అన్నారు. పట్టణం లోనీ జవహర్ నగర్ లోని మున్సిపల్ హై స్కూల్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా 33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ మాట్లాడుతూ ఎందరో త్యాగధనులు దేశం కోసం పోరాడి అశువులు బాసారనీ అటువంటివారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులంతా దేశభక్తిని పెంపొందించుకోవాలని, దేశం పట్ల ప్రజల పట్ల గౌరవంతో మెలగాలని, నేటి విద్యార్థులే రేపటి పౌరులని దేశానికి కావలసిన యువ రక్తం మీలోనే ఉందని దేశ అభివృద్ధి కోసం స్వాతంత్ర సమరయోధుల లాంటి వీర సైనికుల మీరు తయారు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రమేష్, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. సత్యనారాయణ, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ షేక్ ఖాసింబి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.జవహర్ నవోదయ విద్యాలయం ప్రకాశం 2 లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సిహెచ్ పి వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపల్ కే బ్రహ్మానందరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఎస్ శ్రీధర్, ఉపాధ్యా య, ఉపాధ్యాయేతర బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.మార్కాపురం మండలం దరిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం పాఠశాల యాజమాన్య కమిటీచైర్మన్ సంపంగుల సుబ్బారావు, వైస్ చైర్మన్ నాగలక్ష్మి లు జండా ఆవిష్కరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఎం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ త్యాగధనులెందరో తమ ఆస్తులను, ధన, ప్రాణాలను పణంగా పెట్టి స్వాతంత్ర్య సమరంలో వీరోచిత పోరాటం చేసి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం మన బాధ్యతగా భావించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇడుపూరు ఎంపీటీసీ కవలకుంట్ల పేతురు, పాఠశాల సిబ్బంది మల్లికార్జున, నారాయణరెడ్డి, మాధవి, తరంగణి, పిడి మాస్టర్ బాబురావు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# పులివెందుల ఎన్నికలలో కూటమి అరాచకం తో గెలిచింది




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఆగస్ట్15): ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ నీతిగా నిజాయితీగా రాజకీయాలు చేస్తామని ప్రతిజ్ఞ చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి పులివెందులలో మేము న్యాయబద్ధంగా గెలిచామంటూ ఉత్తర ప్రగల్భాలు పలుకుతున్న కూటమి నాయకులు ఇది ఒక గెలుపేనా గెలుపు కాదు ఓటమే అని రాష్ట్ర ప్రజలంతా అంటున్నారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిందని కానీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వార్ధ రాజకీయ నాయకుల చేతులలో బందీఅయి స్వాతంత్ర్యాన్ని కోల్పోయినట్లు ఆయన అన్నారు. అందుకు నిదర్శనం పులివెందుల, ఒంటిమిట్టలలో జరిగిన బై ఎలక్షన్ లో తార్కాణం అన్నారు. ఎన్నికలలో గెలవాలంటే ఆ ప్రాంత అభివృద్ధి నిదర్శనమని, అభివృద్ధి చేసింది కేవలం దివంగత వైయస్సార్, జగనన్న లు మాత్రమే అన్నారు. ఆ ప్రాంతమంతా అభివృద్ధి పథంలో ఉందని అందుకే ఆ ప్రాంత ప్రజలకు 30 ఏళ్లుగా ఆ కుటుంబానికి మద్దతు తెలియజేశారు అన్నారు కానీ మొట్టమొదటిసారి అరాచక రాజకీయాలు ఇలాగే చేయాలంటూ దుష్ట త్రయం ఫ్యాక్షన్ రాజకీయాలకు బీజం పోసిందని ఆయన విమర్శించారు. జమ్మలమడుగు ప్రాంతానికి చెందిన రెండువేల మందితో కర్రలు గొడ్డళ్లు పెట్రోలు క్యాన్లతో రెండు ప్రాంతాల ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడమే కాక వైయస్సార్సీపీ ఏజెంట్లు లేకుండా అధికార మదంతో దొంగ ఓట్లను వేసిన విషయం దేశమంతా తెలిసిందన్నారు.అందుకు పోలీసులను కలెక్టర్లను సైతం పావులుగా వాడుకున్న ఘనత చంద్రబాబు అండ్ కోకు మాత్రమే దక్కిందన్నారు. ప్రపంచ రాజకీయ చరిత్రలో ఏ నాయకుడు చేపట్టని అపవాదులు చంద్రబాబు మూటగట్టుకున్నట్లు ఆయన తెలిపారు. మరో గొప్ప విషయం ఏమిటంటే వైఎస్ఆర్సిపి తెదేపాలకు చెందిన అభ్యర్థులతో పాటు మరో 9 మంది పోటీ చేస్తే చివరికి వారి ఓట్లను సైతం వేసుకోకుండా నకిలీ ఓట్లను వేసి తమదే గెలుపు అంటూ సంకలు గుద్దుకుంటున్నారని కానీ రాష్ట్ర ప్రజలంతా వీరి పనితీరును అసహ్యించుకుంటున్నారన్నారు. 40 సంవత్సరాలు ఇండస్ట్రీ అని చెప్పుకుంటున్న చంద్రబాబు ఇటువంటి నీచపు దౌర్జన్య పూరిత రాజకీయాలు చేపట్టడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు అందుకు అనుకూలంగానే నారా లోకేష్ తెలియని పరిపాలన చేస్తూ ఎర్ర బుక్కులో ఎర్రి పరిపాలన కొనసాగిస్తూ విద్యాశాఖ మంత్రిగా ఎలా పనిచేస్తున్నారో రాష్ట్ర ప్రజలంతా నవ్వు కుంటున్నారన్నారు. రిగ్గింగ్ లు చేశారంటూ తాము ఎన్నికల కమిషన్ కలుస్తుంటే రీపోలింగ్ చేస్తున్నామంటూ ప్రకటించిన వెంటనే తమ అభ్యర్థి గెలిచారు అంటూ ఫలితాలను ప్రకటించి ప్రజలలో నవ్వుల పాలైన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం మాత్రమే అన్నారు. నిజంగా కూటమి ప్రభుత్వానికి దమ్ము ధైర్యం ఉంటే ప్రజలంతా మీ పక్షాన ఉన్నట్టు భావిస్తే వెంటనే అక్కడ రీపోలింగ్ నిర్వహించాలని న్యాయబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తే ఎవరిది గెలుపు ఎవరిది ఓటమి తెలుస్తుందని అధికార మదంతో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టి భవిష్యత్తు తరాలకు ఎటువంటి సందేశం ఇచ్చారో భవిష్యత్తులో ఏమి జరుగుతుందో మీకే తెలుస్తుంది అన్నారు. త్వరలోనే ప్రజలంతా మీ మీద మీ ప్రభుత్వం మీద తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు....... ......

## నియోజకవర్గంలో జి టాక్స్.......

ఇక నియోజకవర్గంలో పరిస్థితి ఎలా ఉందంటే నియోజకవర్గంలో మాత్రం జి ట్యాక్స్ నడుస్తుందన్నారు. అభివృద్ధి కోసం ఒక పక్క తాను కృషి చేస్తుంటే తాను లబ్ధి పొందాలని చూస్తూ ప్రతి పనికి అడ్డంకులు సృష్టిస్తూ పబ్బం గడుపుకున్న నేతగా నియోజకవర్గ ఇన్చార్జి నిలుస్తారన్నారు. ఉద్యోగాలు కావాలన్నా బదిలీలు చేయాలన్న ఆయన అనుమతి తప్పనిసరిగా మారిందన్నారు.. అధికార దర్పాన్ని ప్రదర్శించడం రాజకీయ లక్షణం కాదని కేవలం రెండు సంవత్సరాల క్రితం నియోజకవర్గ బాధ్యతలు స్వీకరించిన తాను స్థానికంగా ఉంటున్నానని కానీ ఇన్చార్జి మాత్రం కనిగిరి స్థానికత అయిన మార్కాపురంలో నివసిస్తూ ఒప్పందాలను మార్కాపురం లోనే చేపడుతూ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించిన ఘనత ఆయనకు మాత్రమే దక్కింది అన్నారు. కేవలం 10,11 మందిని వినియోగిస్తూ నియోజకవర్గంలో దందాలు చేస్తూ తానేదో నీతి నిజాయితీ అన్నట్టు ప్రవర్తిస్తున్నారని నియోజకవర్గ ప్రజలు పట్టించుకోనడం లేదన్న విషయం ఈపాటికి అర్థం కావడం లేదా అంటూ ఆయన ప్రశ్నించారు. చివరికి నీ పార్టీ వాళ్లే నువ్వు చేస్తున్న చేపట్టిన కార్యక్రమాలను అరాచక అవినీతి అందరికీ తెలిసిన విషయమే అని అధికార దర్పంతో నువ్వు చేపట్టిన కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమని ఆయన అన్నారు. నా స్థాయి కాదంటూ గ్రూపులలో పెడుతున్నామని అసలు నీ స్థాయి ఎలా ఉందో రాష్ట్ర మొత్తం కి తెలుసు అన్నారు. 20 రోజులు నేను నియోజకవర్గంలో ఉంటున్నానని నువ్వు ప్రజలకు ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలకు మేలు చేకూరుస్తున్నావా లేక నీ క్రింది చంచాలతో నువ్వు చేపడుతున్న విషయం నీ పార్టీ వర్గాలకు సైతం తెలుసన్నారు. నువ్వు అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తూ చివరకు సమస్యలపై వచ్చిన ప్రతి ఒక్కరిని మోసం చేస్తున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే అని కనీసం ఫోన్ ఎత్తని ఏకైక వ్యక్తి నువ్వు మాత్రమే అని అది సాక్షాత్తు నీ పార్టీకి చెందిన వ్యక్తులు మాత్రమే తెలియజేసిన విషయం నువ్వు మరిచావో నాకు మాత్రం తెలుసు అని ఆయన అన్నారు. రాజకీయం లో నైతిక విలువలు ఉండాలని కానీ నీకు మాత్రం నైతిక విలువలు ఉన్నాయో లేవో నాకు మాత్రం తెలియని నియోజకవర్గంలో ప్రతి కుంభ కోణానికి తెరలేపిన ఘనత సాక్షాత్తు మీ పార్టీ వాళ్లకు సైతం తెలుసన్నారు. ఇసుక,ఉపాధి, బియ్యం,విద్యుత్తు, పైపులైన్ అవినీతి ఎక్కడ ఉంటుందో అక్కడ నువ్వు పని చేస్తున్నావ్ అన్న విషయం అందరికీ తెలుసు అని అడ్డగోలుగా అనాలోచితంగా కొందరిని అడ్డం పెట్టుకొని వ్యక్తిగత దూషణలు అనాలోచితంగా ఆరోపణలు ఇది రాజకీయం అంటారా అంటూ ఆయన ప్రశ్నించారు. రాజకీయంలో నైతిక విలువలు ఉంటాయని కానీ నైతిక విలువలు లేకుండా రాజకీయం చేస్తున్న ఏకైక వ్యక్తులు ఎవరో ప్రతి ఒక్కరికి తెలిసిందన్నారు. 2014 నుండి 19 వరకు కాంట్రాక్టు వ్యవస్థ విద్యుత్ శాఖలో లేదు మరి వారికి అనుమతులు ఎలా ఇచ్చారు. 2005 లో సాగర్ వాటర్ ప్రక్రియ చేపట్టి ఉన్నారు కానీ పైపులను తొలగించడానికి ఇన్చార్జి ఆదేశాలు జారీ చేసుకున్నారు. దోర్నాల మండలంలో ఆర్టీసీ బస్టాండ్ రూపకల్పన కృషి చేసింది వైఎస్సార్సీపీ పార్టీ మాత్రమే. కానీ ఆర్టీసీ బస్టాండ్ ను పార్టీకి అనుకూలంగా మార్చుకొని ఉన్నారు. అసలు ఆర్టీసీ బస్టాండ్ ను రాజకీయంగా వినియోగిస్తారా. ఉపాధిలో అవినీతి ముఖ్యంగా ప్రభుత్వ వైద్యశాలల్లో అభివృద్ధికి తను ప్రయత్నిస్తుంటే ఇన్చార్జి మాత్రం వాటాలిస్తేనే పనులు చేస్తానంటూ ప్రతి అభివృద్ధిని అడ్డుకున్న ఘనత ఇన్చార్జికి మాత్రమే తగ్గింది అన్నారు. నిజంగా నియోజకవర్గంలో ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం నడిచిన ముఖ్యంగా ప్రభుత్వ వైద్యశాలల్లో అభివృద్ధి చేయడానికి గత ప్రభుత్వం చర్యలు చేపట్టి ఉందని కానీ ప్రస్తుతం ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం జరగలేదన్నారు... దోర్నాల మండలంలో గతంలో తమ మన ప్రభుత్వం ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి చర్యలు చేపడితే దానిపై దృష్టి సారించిన ఘనత ఇన్చార్జి మాత్రమే దక్కిందన్నారు.ఇటువంటి అరాచక కార్యక్రమాలు చేపడుతూ రాజకీయాలు చేయడం ప్రజలను మోసగించడం ఇన్చార్జికి మాత్రమే దక్కిందన్నారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.మండల కన్వీనర్ ఏకల ముసలారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానిక నాయకులు సర్పంచ్ రామవత్ అరుణ బాయ్, జడ్పిటిసి సభ్యులు చేదురి విజయభాస్కర్, నాయకులు రమణారెడ్డి, కొప్పర్తిచిన ఓబుల్ రెడ్డి, ఎస్టి నాయకులు రాములు నాయక్, ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సత్య సాయి మందిరం నందు వర లక్ష్మీ వ్రతాలు



అగ్ని న్యూస్ , మార్కాపురం (ఆగష్టు 15 ): శ్రావణమాసం సందర్భంగా పట్టణం లోని ఎన్ఎస్ నగర్ నందు వెలిసిన భగవాన్ సత్య సాయి బాబా మందిరం నందు శుక్రవారం వరలక్ష్మీ వ్రతములు ఘనంగా నిర్వహించారు. వంద మంది మహిళా భక్తులు హాజరయ్యారు.అర్చకులు మైలటూరి రవి శంకర శర్మ,శాస్త్ర పరముగా శ్రావణ శుక్రవారం వ్రతములు, పూజలు జరిపించినారు. డిస్ట్రిక్ట్ సేవాధల్ కోఆర్డినేటర్ శశికళ దేవి,జాయింట్ కోఆర్డినేటర్ గోపాలుని ప్రసన్న దేవి,ప్రశాంతి నిలయం సేవలు గురించి వివరించారు. తదుపరి ప్రసాద వినియోగం జరిగినది.

## ఉత్తమ అధికారులు గా ప్రశంసా పత్రాలు అందుకున్న పోలీసులు






(అగ్ని ప్రతినిధి, మార్కాపురం డివిజన్)79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, ఎస్పి దామోదర్ లు పలు శాఖల ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాలను అందజేశారు. పోలీస్ శాఖలు మార్కాపురం సిఐ సుబ్బారావు, కంభం ఎస్ఐ నరసింహారావు, మార్కాపురం ట్రాఫిక్ ఎస్ఐ ఆరోహన్, ఎర్రగొండపాలెం కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ప్రశంసా పత్రాలు అందజేశారు.

## ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాల స్వీకరణ









(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)జిల్లాలోని పలు శాఖల ఉద్యోగులు ఉత్తమ ఉద్యోగి ప్రశంసాపత్రాలను స్వీకరించారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో వీరు మంత్రి డోలా శ్రీ బాల వీరేంద్ర స్వామి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను పొందారు. ప్రశంసా పత్రాలు పొందిన వారిలో మార్కాపురం వెలుగు ఎపిఎం పిచ్చయ్య, తర్లుపాడు తహసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి రెడ్డి,రాచర్ల ఎంపీడీవో వెంకట్రామిరెడ్డి,గిద్దలూరు ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి, పట్టణం విఆర్ఎ రాజేష్ , భూపతిపల్లె విఆర్ఎ కాశీం పీరా, మార్కాపురం ఆశా కార్యకర్త డి.శ్రీలక్ష్మీ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ అర్చకులు ప్రసాద్ శర్మ



అగ్ని న్యూస్ త్రిపురాంతకం (ఆగస్టు 15): 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా త్రిపురాంతకం లోని శ్రీమత్ బాలా త్రిపుర సుందరీ దేవి ఆలయ అర్చకులు ధూపాటి ప్రసాద్ శర్మ, ఉత్తమ సేవ పుంస్కారం పొందారు. ఒంగోలు పోలీసు పేరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ శర్మ అందుకున్నారు..ఈ సందర్భంగా ఆలయాల కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్,ఆలయ సిబ్బంది, మిత్రులు, బంధువులు, అర్చకులు ప్రసాద్ శర్మకు అభినందనలు తెలియజేశారు.





## ఉత్తమ తహశీల్దార్ లకు ప్రశంసా పత్రాలు

అగ్ని న్యూస్, ఒంగోలు (ఆగష్టు 15): జిల్లాలో పలువురు ఎమ్మార్వోలు ఉత్తమ తాసిల్దారుగా ప్రశంశాపత్రాలను జిల్లా మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా అందుకున్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియ, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ సమక్షంలో వీరు ప్రశంస పత్రాలు స్వీకరించారు. ఒంగోలు తహసిల్దార్ పిన్నిక మధు,మార్కాపురం తహసిల్దార్ చిరంజీవి, కొమరోలు తహశీల్దార్ భాగ్యలక్ష్మిప్రశంసా పత్రాలు పొందిన వారిలో ఉన్నారు.

## గృహ నిర్మాణ శాఖ లో నలుగురికి ప్రశంశా పత్రాలు



అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 15): గృహ నిర్మాణ సంస్థ లో ఉత్తమ ఉద్యోగులు గా మంత్రి డోలా వీరాంజనేయ స్వామి చేతుల మీద ప్రశంసా పత్రాలను మార్కాపురం నియోజక వర్గం లో నలుగురు ఉద్యోగులు అందుకున్నారు. డీ ఈ ఏ పవన్ కుమార్, ఏ ఈ ఎస్ సాయి చందు, జి వెంకట్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ సరళ దేవి ఈ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఒకే నియోజక వర్గం లో నాలుగు కేటగిరీలో నలుగురికి ఒకేసారి రావటం గృహ నిర్మాణ సంస్థ పని తీరులో మార్కాపురం నియోజక వర్గం ఆదర్శం గా నిలిచిందని ఉద్యోగులు అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)